ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
5
ఆదివారం 24 మార్చి 2024



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : ఆదివారం సా : 6.33 గం.
సహర్ : సోమవారం ఉ: 4.54 గం.





కాంగిరేసులో ఎవరు?

- ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు
- కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థిపై ఉత్కంఠ
- ప్రచారంలో పలువురి పేర్లు
- అభ్యర్థి ఎంపికలో మల్లగుల్లాలు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, మార్చి 23 : మెదక్ నుంచి లోక్‌సభ బరిలో నిలిచే బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులెవరో తేలిపోవడంతో కాంగ్రెస్ ఎవరిని పోటీలో దించుతుందనే ఆసక్తి నెలకొన్నది. బీజేపీ అందరికంటే ముందే తమ అభ్యర్థిని ప్రకటించింది. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావుని అభ్యర్థిగా ఖరారు చేయడంతో ఆయన ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. సిట్టింగ్ స్థానంలో ఎవరిని పోటీలో ఉంచాలనే తీవ్ర తర్జనభర్జన అనంతరం బీఆర్ఎస్ కూడా తన అభ్యర్థి ఎవరో తేల్చేసింది. మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి.వెంకట్‌రామారెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. ఆయన పోటీలో ఉంటారని రెండు నెలల క్రితమే 'ఆంధ్రజ్యోతి' పేర్కొన్న విషయం తెలిసిందే. అనంతరం జరిగిన పరిణామాల్లో పలువురు అభ్యర్థుల పేర్లు ప్రచారంలోకి వచ్చినా.. చివరకు వెంకట్‌రామారెడ్డి పేరునే పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఆయన శనివారం పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులను కలిసి మాట్లాడారు.

కాంగ్రెస్ కసరత్తు

మెదక్ నుంచి పార్లమెంట్ బరిలో నిలిపేందుకు సరైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ కసరత్తు చేస్తున్నది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరున్న మెదక్ నియోజకవర్గం నుంచి దివంగత ఇందిరాగాంధీ, ఓటమి ఎరుగని నేతగా పేరున్న ఎం.బాగారెడ్డి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో ఉన్నది. అయినా కాంగ్రెస్‌కు అభ్యర్థి ఎంపికలో సమస్యలు తప్పడం లేదు. తొలుత ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి, ఆయన సతీమణి డీసీసీ అధ్యక్షురాలు టి.నిర్మలాజగ్గారెడ్డి, పటాన్‌చెరు మండలం చిట్కుల్ సర్పంచ్ నీలం మధు, దుబ్బాక ప్రాంతానికి చెందిన డాక్టర్ శ్రవణ్ కుమార్ పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉండడంతో పోటీకి నాయకులు తర్జనభర్జన పడుతున్నారు. నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు ఆరింటిలో బీఆర్ఎస్ విజయం సాధించిన విషయం తెలిసిందే. పైగా ఈ నియోజకవర్గ పరిధిలోనే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, మజీ మంత్రి టి.హరీశ్‌రావ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు ఉన్నాయి. దీంతో, ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం అంత సులభం కాదని పార్టీ టికెట్ ఆశించిన నాయకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాను పోటీ చేయలేనని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేసినట్లు తెలిసింది. తన సతీమణి నిర్మలా జగ్గారెడ్డికి టికెట్ ఇవ్వాలని కోరిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.. ఇప్పుడు విముఖత వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. నిర్మలా జగ్గారెడ్డికి ఇటీవలే టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టడంతో ఆమె పార్లమెంట్‌కు పోటీచేసే అవకాశం లేనట్టు తేలిపోయింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుచరుడిగా పేరున్న డాక్టర్ శ్రావణ్‌కు మార్‌రెడ్డికి టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ నాయకత్వం సిద్ధంగా లేనట్టు తెలిసింది. ఇక పటాన్‌చెరు మండలం చిట్కుల్ సర్పంచ్ నీలం మధు పేరే ప్రస్తుతం వినిపిస్తున్నది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీఎస్పీ అభ్యర్థిగా పటాన్‌చెరు నుంచి పోటీచేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి ఎంపీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ మెదక్ ఎంపీ టికెట్‌కు మియాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సి.నరేంద్రనాథ్ పేరు ప్రచారంలోకి వచ్చింది. గతంలో ఆయన రెండుసార్లు మెదక్ ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. ఆర్థికంగా బలంగా ఉన్న ఆయన పోటీకి సిద్ధమని కాంగ్రెస్ నాయకత్వానికి సంకేతాలు పంపించినట్టు తెలిసింది. పద్మశాలీల ఓట్లు గణనీయంగా ఉన్నందున అదే సామాజికవర్గానికి చెందిన తనకు కలిసివస్తుందని ఆయన వివరించినట్టు తెలిసింది.



మాటల తూటాలు

రాజుకున్న లోక్‌సభ ఎన్నికల వేడి

- బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపికపై బీజేపీ, కాంగ్రెస్ విమర్శలు
- కౌంటర్లు విసురుతున్న గులాబీ శ్రేణులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, మార్చి 23 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. తాజాగా బీఆర్ఎస్ సైతం వెంకట్రామారెడ్డికి టికెట్ ఖరారు చేయడంతో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ప్రచారం ప్రారంభించకముందే పార్టీల నడుమ మాటల తూటాలు పేలుతున్నాయి. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లు ఎవరికివారే తగ్గేదేలేదని అంటున్నారు.

బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ

మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రామారెడ్డిపై బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు విమర్శలు గుప్పించారు. అడ్డగోలుగా దోచుకున్న వారికి టికెట్ ఇచ్చారని, పక్క జిల్లాకు చెందిన వ్యక్తికి టికెట్ కేటాయించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి పుట్టినిల్లుగా చెప్పుకునే ఈ ప్రాంతంలో ఆ పార్టీకి అభ్యర్థులే దొరకలేదా అంటూ ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై సిద్దిపేట బీఆర్ఎస్ శ్రేణులు కౌంటర్ ఇచ్చారు. ప్రధాని మోదీ ఎక్కడబడితే అక్కడ పోటీచేయవచ్చా అని ప్రశ్నించారు. కరీంనగర్‌కు చెందిన ఈటల రాజేందర్ మల్కాజిగిరిలో పోటీ చేయడంపై బీజేపీని ఎందుకు నిలదీయలేదని అడిగారు. మెదక్ పార్లమెంటు పరిధిలో సీనియర్ నేతలను పక్కన బెట్టి టికెట్ తెచ్చుకోలేదా అని రఘునందన్‌పై మండిపడ్డారు.

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం బీఆర్ఎస్‌నే టార్గెట్ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామారెడ్డిని ప్రకటించగానే గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తూంకుంట నర్సారెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ టికెట్ రేసులో చివరిదాకా నిలిచిన వంటేరు ప్రతాప్‌రెడ్డి దయచేసి కాంగ్రెస్‌లోకి రావొద్దని విన్నవించారు. దీనికి వంటేరు 100 రోజుల్లో నర్సారెడ్డి పాల్పడిన అక్రమాల గురించి పూర్తి ఆధారాలతో బయటపెడతానని కౌంటర్ ఇచ్చారు. అదే విధంగా సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేతలు సైతం బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఎత్తిచూపిస్తున్నారు. జిల్లా ప్రజలను, రైతులను ఇబ్బందులు పెట్టిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. కాగా జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపారని, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి అని, సామాజిక స్పృహ కలిగిన అధికారి అని బీఆర్ఎస్ నేతలు సమర్థిస్తున్నారు.

గజ్వేల్‌లో గ్రూపులు

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ నేతలు ఉప్పునిప్పుగానే ఉంటున్నారు. ఒకే పార్టీలో ఉంటూ తలోవైపు అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ నేతల మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేసీఆర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు నేతలకు ఉన్నత అవకాశాలు కల్పించారు. దీంతో నాయకుల సంఖ్య పెరిగి ఎవరికివారే గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రభావం గత ఎన్నికలపై పడింది. చివరికి అందరినీ సమన్వయం చేయడంతో అసెంబ్లీలో బీఆర్ఎస్ గట్టెక్కింది. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల వేళ మళ్లీ విభేదాలు రచ్చకెక్కాయి. వంటేరు ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకే చెందిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి, సీనియర్ నేత ఎలక్షన్‌రెడ్డిపై మాటలతో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం ఇలాగే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీకి కొంత ప్రతికూలత సమన్వయం లోపించకమానదు.



ఉద్యమకారుల్లో అసంతృప్తి

కొండాపూర్, మార్చి 23 : బీఆర్ఎస్ మెదక్ ఎంపీ టికెట్‌ను మాజీ ఎమ్మెల్సీ వెంకట్రామారెడ్డికి కేటాయించడంపై ఉద్యమకారులు, బీసీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోట్లు ముట్టజెప్పిన వారికి, కోట్లు ఉన్నవారికే టికెట్ కేటాయిస్తున్నారని.. ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ఉద్యమకారులను, జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలను అవమానిస్తున్నారని పలువురు నేతల విమర్శిస్తున్నారు. ఈమేరకు సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్‌లు, స్టేటస్‌లు, పత్రికా ప్రకటనల ద్వారా పార్టీ అధినాయకత్వం తీరును ఎండగడుతున్నారు. వెంకట్రామారెడ్డికి టికెట్ కేటాయించడం ఉద్యమకారులకు అన్యాయం చేయడమేనని బీఆర్ఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న ఉద్యమకారులను, సీనియర్ నాయకులను, పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని విస్మరించడం తగదన్నారు. నిన్నమొన్నటి వరకు ప్రభుత్వ జిల్లా అధికారిగా పనిచేసిన వ్యక్తిని రాజీనామా చేయగానే ఎమ్మెల్సీగా చేయడం.. ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడమేమిటని ప్రశ్నించారు. జిల్లాలో పక్క జిల్లా నాయకుల పెత్తనం సరికాదన్నారు. పార్టీ బీసీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి కూడా పార్టీ అభ్యర్థిత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీలను ఓటుబ్యాంకుగా వాడుకోవడం తప్ప.. పదవులు ఇవ్వలేదని మండిపడ్డారు. జనాభాలో సగం ఉన్న బీసీలకు ఈమేరకు ఎంపీ టికెట్లు కేటాయించకపోవడం దారుణమని విమర్శించారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిష్కరిస్తాం


- గౌరవెల్లి భూనిర్వాసితులకు మంత్రి పొన్నం హామీ



గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

అక్కన్నపేట, మార్చి 23: గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలను పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత పరిష్కరిస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హామీ ఇచ్చారు. శనివారం హుస్నాబాద్‌లో మంత్రి పొన్నంను భూ నిర్వాసితులైన మహిళలు, యువతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు రావలసిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వివాహిత యువతులకు అందాల్సిన పరిహారం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని ఆయన హామీ ఇచ్చారు. సమస్యలన్నిటినీ పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని అయన తెలిపారు. ప్రాజెక్టు భూ నిర్వాసితుల అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఇందులో మాజీ సర్పంచ్ బద్దం రాజిరెడ్డితో పాటు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో రూ.50 లక్షలు పట్టివేత



గజ్వేల్‌లో పట్టుబడిన డబ్బును చూపిస్తున్న సీఐ సైదా

గజ్వేల్, మార్చి 23 : గజ్వేల్‌లో వాహన తనిఖీలో రూ.50 లక్షలు పట్టుబడినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఐ సైదా, అదనపు సీఐ ముత్యం రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో టీఎస్ 36 సీ0198 నంబరు కారులో రాయపోల్ మండలం వడ్డేపల్లికి చెందిన బచ్చు రత్నాకర్ ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 లక్షలు తీసుకుని వెళ్తుండగా సీజ్ చేసినట్లు సీపీ పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు రూ.50వేలకు మించి నగదును తీసకువెళ్లవద్దన్నారు. ఒకవేళ తీసుకువెళ్లినా అందుకు తగిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. లేనిపక్షంలో డబ్బును సీజ్ చేసి ఐటీ శాఖకు అప్పగించాల్సి వస్తుందని తెలిపారు.

గిఫ్ట్‌లు వద్దు.. మోదీకి ఓటేస్తే చాలు!



వచ్చేనెలలో పెళ్లి చేసుకుంటున్న ఓ వరుడు తనకు ఏ గిఫ్ట్‌లు వద్దని, మీరిచ్చే బహుమతి నరేంద్రమోదీకి ఓటేనని వివాహ ఆహ్వాన పత్రికలో ముద్రించి బీజేపీపై తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఇప్పుడు ఈ పత్రిక, పెళ్లి గురించి సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతున్నది. సంగారెడ్డి జిల్లా కంది మండలం ఆరుట్లకు చెందిన సాయికుమార్ వివాహం వచ్చే నెల 4న జరుగనున్నది. పెండ్లి పత్రికలపై తనకు ఇచ్చే బహుమతి నరేంద్రమోదీకి ఓటు అని ముద్రించి, అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి సంగారెడ్డి

నో నెట్‌వర్క్ ఏటీఎం

- కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తులకు కష్టాలు
- మొబైల్ నెట్‌వర్క్ లేక కమ్యూనికేషన్ కట్
- డబ్బు కావాలంటే పడరాని ఇక్కట్లు



నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో గుట్టపైకి ఎక్కి ఫోన్ మాట్లాడుతున్న భక్తుడు

చేర్యాల, మార్చి 23 : కొమురవెల్లి మల్లన్న భక్తులకు మొబైల్ నెట్‌వర్క్, ఏటీఎం లేకపోవడంతో తలనొప్పిగా మారింది. వినియోగదారులను ఆకర్షించేందుకు పలు సంస్థలు పోటీపడుతున్నా ఇక్కడ మాత్రం నెట్‌వర్క్ అందుబాటులో ఉండడం లేదు. తమతో వచ్చిన మనిషి దారి తప్పిపోయినా, దుకాణాల వద్ద యూపీఐ స్కానింగ్‌కు మొబైల్‌లో నెట్‌వర్క్‌కు అందక ఇబ్బందులు తప్పడం లేదు. జాతర సమయంలో వేలాదిమంది తరలిరావడంతో ఏరియల్ ఫ్రీక్వెన్సీ సరిపడక కాల్స్ కనెక్ట్ కావడం లేదు. ఒక వేళ కనెక్ట్‌అయినా వాయిస్ బ్రేక్‌తో ఎదుటి వారి మాటలు వినబడడం లేదు. వేలాది రూపాయల స్మార్ట్‌ఫోన్లు ఉన్నా ప్రయోజనం ఉండడం లేదు. భక్తులకు సరైన సమాచారం తెలియక ఆందోళనకు గురవుతున్నారు.

కానరాని ఏటీఎం

బ్యాంకర్లు సేవలను విస్తరిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నా కొమురవెల్లిలో మాత్రం ఒక్క ఏటీఎం కూడా ఏర్పాటుకు నోచుకోలేదు. మల్లన్న ఆలయంలో ఏటా మూడునెలలపాటు కొనసాగనున్న జాతర కాలంలో జిల్లా నుంచి కాకుండే ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. జాతర వారాల్లో ప్రతీ ఆదివారం 40 వేలు నుంచి లక్ష మంది, సాధారణ వారాలలో 25-30వేలు మంది భక్తులు వస్తుంటారు. ఏటీఎం ఏర్పాటుకు ఆలయవర్గాలతో పాటు బ్యాంకర్లు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గతంలో రెండు ప్రైవేటు ఏటీఎంలను ఏర్పాటు చేసినా సక్రమంగా నిర్వహించకలేక తీసేశారు.

రూ.1000కి రూ.50 కమీషన్ చెల్లింపు

చాన్నాళ్లుగా డిజిటల్ పేమెంట్లకు అలవాటు పడిన క్రమంలో యూపీఐ తదితర యాప్‌లను వినియోగిస్తున్నారు. నెట్‌వర్క్ లేకపోవడం వలన డిజిటల్ పేమెంట్లకూ తంటాలు పడుతున్నారు. ఊరి చివరకో లేదా పొరుగు గ్రామానికో వెళ్లి డిజిటల్ పేమెంట్ చేసి వచ్చాక డబ్బు పొందుతున్నారు. రూ.1000కావాలంటే రూ.50 కమీషన్ చెల్లించాల్సి వస్తుండటంతో తమ జేబులకు చిల్లులుపడుతున్నాయని భక్తులు వాపోతున్నారు.

ఏటీఎం కోసం అంతటా తిరిగా



కొమురవెల్లిలో ఏటీఎం లేకపోవడం బాధాకరం. డబ్బు అత్యవసరపడటంతో ఓ దుకాణదారుడి దగ్గరకు వెళ్లాను. నెట్‌వర్క్ సరిగా లేకపోవడంతో డిజిటల్ పేమెంట్‌కు పలుమార్లు ట్రై చేయాల్సి వచ్చింది. రూ.1000కి రూ.50కమీషన్ తీసుకుని రూ.950 ఇచ్చాడు. ఏటీఎం ఏర్పాటుకు చర్యలు తీసుకుని భక్తుల ఇబ్బందులు తీర్చాలి.

- ప్రదీప్, భక్తుడు, రామగుండం

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

- విస్తృతంగా వాహనాల తనిఖీలను చేపట్టాలి : ఐజీ ఏవీ రంగనాథ్



మాట్లాడుతున్న ఐజీ రంగనాథ్

సిద్దిపేట క్రైం, మార్చి 23 : ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు మల్టీజోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ సూచించారు. శనివారం ఆయన కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. కమిషనర్ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీపీ జిల్లా వివరాలను, ఎన్నికల ఏర్పాట్లను ఐజీకి వివరించారు. ఈ సందర్భంగా ఐజీ రంగనాథ్ మాట్లాడుతూ అధికారులందరూ సమష్టిగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. పోలీస్ సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్‌లో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వాహనాల తనిఖీలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. ల్యాండ్, సివిల్ కేసుల్లో ఎస్‌వోపీ ప్రకారం పారదర్శకంగా విచారణ చేయాలని ఐజీ సూచించారు. పెండింగ్ ఉన్న కేసుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసుల్లో విచారణ పూర్తి చేసి చార్జిషీట్ వేసి, పెండింగ్ లేకుండా చేసినందుకు అధికారులను ఐజీ రంగనాథ్ అభినందించారు. పోక్సో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను 60 రోజుల్లో విచారణ పూర్తిచేయాలన్నారు. సైబర్ నేరాల్లో ఫ్రీజ్ అయిన డబ్బును త్వరగా బాధితులకు ఇప్పించేలాని ఆదేశించారు. గంజాయి నిందితులను అరెస్టు చేసిన త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్‌ను అభినందించారు. హైదరాబాద్ పోలీసులకు పెద్దఎత్తున గంజాయి పట్టించిన గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ శివకుమార్, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది మహేష్, పరుశురామ్, మహిళా కానిస్టేబుళ్లు షకీరా, జ్యోతిని అభినందించి నగదు రివార్డును అందజేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, ఏసీపీలు, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.



ప్రత్యేకాధికారులకు 'పవర్' నిల్

- 50 రోజులైనా చెక్ పవర్ కల్పించని ప్రభుత్వం
- సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు

అక్కన్నపేట, మార్చి 23 : గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఫిబ్రవరి 1న ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టి 50 రోజులు గడుస్తున్నా ఇంతవరకు వారికి చెక్‌పవర్ కల్పించలేదు. దీంతో నిధులు డ్రా చేసే అవకాశం లేక గ్రామ పంచాయతీలు ఆర్థికంగా సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ఉన్న సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి సొంత డబ్బు ఖర్చు చేసి ఆ తర్వాత బిల్లులు పెట్టుకునేవారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారులు తమ సొంత డబ్బు ఖర్చు చేయడానికి ముందుకు రాకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్పు చేసి, సమస్యలు తీరుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

నిర్వహణ భారం

ఒక్కొక్క గెజిటెడ్ అధికారికి రెండు నుంచి మూడు గ్రామాల చొప్పున స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలను అప్పగించారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 499 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతీనెల కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎఫ్‌సీ, జనరల్ ఫండ్ నిధులను మంజూరు చేస్తుంది. గతంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్‌పవర్ ఉండడంతో అవసరాల నిమిత్తం నిధులను డ్రా చేసేవారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ పాలన అప్పగించారు. వారికి చెక్‌పవర్ ఇవ్వకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి పైపులైన్ మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణకు ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే విద్యుత్ బిల్లుల చెల్లింపులు, కార్మికులకు వేతనాలు, ట్రాక్టర్ కిస్తీలను చెల్లించడం తలకుమించిన భారంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేకాధికారులకు చెక్‌పవర్ కల్పించాలని కోరుతున్నారు.

ఇంకా డిజిటల్ కీ రాలేదు



స్పెషల్ ఆఫీసర్ల చెక్‌పవర్‌కు సంబంధించి ఇంకా డిజిటల్ కీలు రాలేదు. గ్రామపంచాయతీ నిర్వహణలో పారిశుధ్యం, తాగు నీరు, వీధి దీపాల మరమ్మతులు చేయడంలో ఇబ్బందులు పడుతున్నాం. జిల్లా అధికారుల నుంచి డిజిటల్ కీలు రాగానే అందరికీ అందజేస్తాం.

- బానోతు జయరామ్, ఎంపీడీవో, అక్కన్నపేట

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.30,4.40,7.50,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40
గలేరియా - పంజాగుట్ట 10.05,1.10,4.20,7.30,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,1.30,4.40,7.50,11.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.10,4.20,7.30,10.40
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50
అట్రియమ్ - గచ్చిబౌలి 10.20,1.30,4.40,7.50,11.00
ఎస్2 నోమ - మల్లాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,4.20,7.30,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.30,4.30,7.30,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,1.25,4.30,7.35,10.40
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,4.00,7.00,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.55
స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,4.00,10.00
టివోలి - సికింద్రాబాద్ 10.50,1.45,4.40,7.40,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.45,7.30,10.35
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,6.00,9.00
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.30,9.30
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సర్లకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
సాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్

శ్రీనివాస 70 - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
సాయికృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ 70 - హుజురాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
నిజామాబాద్

తిరుమల - సూర్యాపేట
శ్రీనివాస - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
మనోజ్ 70 - దేవరకొండ
శ్రీనివాస 70 - చౌటుప్పల్
భద్రాద్రి 70 - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా 70 - హుజూర్‌నగర్

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM
తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 2.15.9.15
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.15,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45
ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm
గలేరియా - పంజాగుట్ట 4.25,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15,7.40
పివిఆర్ - ముసారాంబాగ్ 4.25,10.50
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 12.30,6.45,10.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm
ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15,10.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,7.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,7.10
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,7.30,10.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.15,10.20
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,10.00
సుధా - శాలిబండ 8.00,10.10
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.50
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.20,10.20
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,7.30,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00,10.50
సినిమాస్ - బాలానగర్ 10.50,5.00,10.50
సినిమాస్ - చందానగర్ 5.00,10.50
సినీటౌన్ - మియాపూర్ 10.10pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.30,6.45,10.00
మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
స్కైమాల్ - సనత్‌నగర్ 10.30pm
టివోలి - సికింద్రాబాద్ 5.00,10.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.15pm
షా షహెన్‌షా - చింతల్ 9.30pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.45,6.15,9.45
మూవీమ్యాక్స్ - మౌలాలి 1.30,7.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,4.30,10.40

వరంగల్ ... **ఖమ్మం** ... **కరీంనగర్** ... **నిజామాబాద్** ... **మహబూబ్‌నగర్** ... **నల్గొండ** ... **ఆదిలాబాద్** ... **మెదక్** ... **రంగారెడ్డి** ... **రాయచూర్** [illegible]

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్
PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇనార్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి, ఆట్రియమ్ - గచ్చిబౌలి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్
INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ
MIRAJ: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజీగిరి, గీత - చందానగర్
Cinepolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ
ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కొంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి
ASIAN షా షహెన్‌షా చింతల్ | మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ గచ్చిబౌలి
ఆసియాన్ థియేటర్స్ ... క్రాస్ రోడ్స్ | జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

ఎస్2 70 - వరంగల్
శ్రీదేవి 70 - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - నర్సాపూర్
తిరందాస్ 70 - కరీంనగర్
శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట
రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్
భువనేశ్వరి 70 - విజా
రామకృష్ణ 70 - వనపర్తి
శ్రీనివాస టాకీస్ - ఆమంగల్
తిరుమల 70ఎంఎం - గజ్వేల్
రివోచ 70ఎంఎం - కారెపల్లి
వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
హరిహర క.మం - జమ్మికుంట
కృష్ణ టాకీస్ - నందిపేట
లక్ష్మి టాకీస్ - లింగలఘన్‌పూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45
టివోలి 70 - సికింద్రాబాద్ 1.50,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45
సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00
తాళ్కూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00.9.00
విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.05,7.35,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 6.45,10.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,7.05,10.50
గలేరియా - పంజాగుట్ట 10.00,2.50,7.05,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.05,1.20,7.25
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,7.35,10.55
పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,7.45,10.50
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15
అట్రియమ్ - గచ్చిబౌలి 10.45,7.35,10.45
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.00,4.00,7.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,7.30
ఎం.పి మాల్ - కాచిగూడ 3.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,7.15,10.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.30,7.00,10.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,2.40,8.45
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.45,1.20,7.20
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.25,4.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,1.30,7.30
సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,7.40,10.35
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,4.30,7.40,10.45
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,7.50,11.00
సినిమాస్ - బాలానగర్ 10.20,7.50,11.00
సినిమాస్ - చందానగర్ 10.30,7.50,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 5.00,10.30
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 12.45,8.00
స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
సినిమాస్ - చందానగర్ 4.40pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ
సత్య 70ఎంఎం - సూర్యాపేట
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట
హరిహర 70 - జమ్మికుంట
తిరుమల 70 - కరీంనగర్
శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట
వెంకటరమణ 70 - జడ్చర్ల
పరమేశ్వరి 70 - కొత్తగూడెం
వాహిని 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.15pm
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్
వెంకటేశ్వర 70 - కరీంనగర్
సాయిరాం 70 - ఖమ్మం
పరమేశ్వరి 70 - కొత్తగూడెం
శ్రీనివాస 70 - నర్సాపూర్
శివ సాయి 70ఎ/సి - విజా
వేణుమాల్ - నిజామాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
భవాని 70 ఎ/సి - కొత్తకోట
నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి
రామా 70ఎంఎం - వనపర్తి
పిఎస్ 70ఎంఎం - నల్గొండ
శ్యామ్‌అశోక 70 - గోదావరిఖని
భద్రాద్రి 70 - భువనగిరి
శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిబాబా 70 - శంకర్‌పల్లి
కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - జగిత్యాల
సూర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm
గలేరియా - పంజాగుట్ట 1.50pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.45pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 7.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 7.15pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
సినిమాస్ - బాలానగర్ 8.10pm
సినిమాస్ - చందానగర్ 8.10pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
స్కైమాల్ - సనత్‌నగర్ 5.00pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
ఎస్2 - వరంగల్
శ్రీదేవి మాల్ - హన్మకొండ
శ్రీనివాస 70 - కరీంనగర్
తిరుమల - సూర్యాపేట్
వేణుమాల్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
జె.ఆర్ మాల్ - ఆర్మూర్
మురళీ సినిమాస్ - రాయచూర్

DISTRIBUTION BY PVR INOX PICTURES

మీడియా సెంటర్ ద్వారా సమాచారం అందించండి

● సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి రూపల్, మార్చి 23: మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్‌ను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. మెదక్, కామారెడ్డి జిల్లాల ఎంసీఎంసీ నోడల్ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలు (పేయిడ్ ఆర్టికల్స్)ను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు, అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. శాటిలైట్ చానల్స్ కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రటనలు, బల్క్ ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో, వీడియో విజువల్స్ మీడియాతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావలి అతిక్రమించిన పోస్టులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్‌వో పద్మజారాణి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఏడుకొండలు, కలెక్టరేట్ ఏవో పరమేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సిద్దిపేటలో మీడియా సెంటర్ ప్రారంభం

సిద్దిపేట అగ్రికల్చర్, మార్చి 23: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్‌ను శనివారం కలెక్టర్ మనుచౌదరి ప్రారంభించారు. ఎన్నికల నేపథ్యంలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మీడియా సెంటర్ ద్వారా నిర్వహించిన విధుల సమాచారాన్ని డీపీఆర్వో రవికుమార్, డీఈ ఐపీఆర్ తిరుపతినాయక్ కలెక్టర్‌కు వివరించారు. సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ సంబంధం అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో రహమాన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకం ఉపాధికి మార్గం

● కేవీకే శాస్త్రవేత్తలు వరప్రసాద్, స్నేహలత



కృషివిజ్ఞాన కేంద్రంలో తేనెటీగల పెంపకంపై నిరుద్యోగులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, తదితరులు

జహీరాబాద్, మార్చి 23: తేనెటీగల పెంపకంతో రైతులకు, నిరుద్యోగులకు ఉపాధికి మార్గమవుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరప్రసాద్, స్నేహలత పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామ శివారులోని కేవీకే ఆధ్వర్యంలో మూడురోజులుగా వివిధ జిల్లాలకు చెందిన రైతులకు, నిరుద్యోగులకు తేనెటీగల పెంపకం, ప్రయోజనం తదితరాలపై అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో శాస్త్రీయ పద్ధతుల్లో తేనెటీగల పెంపకంపై మూడురోజులుగా వివిధజిల్లాలకు చెందిన వారికి శిక్షణ ఇచ్చామన్నారు. భూమిపై ఉన్న పంటలు, చెట్లు తేనెటీగలు చేసే పరాగ సంపర్కంపై ఆధారపడి ఉంటాయన్నారు. అందులో భాగంగా తెనెటీగల రకాలు, వాటి నుంచి వచ్చే ఉత్పత్తులు తేనె, మకరందం, పుప్పొడి, ప్రోపోలీస్, రాయల్‌జెల్లి, బీవెనం పదార్థాల గురించి, వాటికి మార్కెట్లో డిమాండ్ తదితరాలపై శిక్షణకు వచ్చిన వారికి వివరించారు. తేనెటీగల బాక్సులను ఎలా ఏర్పాటు చేసుకోవాలి, తేనెటీగలకు అనుగుణంగా ఉండే పంటల సాగు, ప్రభుత్వ పథకాలు తదితరాలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. మూడురోజులుగా 35 మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అధికారులు సాయిప్రియాం, కేవీకే శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

పక్క జిల్లాల వారికి సీటు అమ్ముకున్న బీఆర్ఎస్

● జనాలను అరిగోస పెట్టిన వాళ్లను తీసుకొచ్చి టికెట్ ఇచ్చారు
● తెలంగాణ ఉద్యమకారులకు మీరిచ్చే గౌరవం ఇదేనా?
● బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు

సిద్దిపేట క్రైం/మర్కుక్, మార్చి 23: పక్క జిల్లాల వారికి బీఆర్ఎస్ టికెట్ అమ్ముకున్నదని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని శివానుభవ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పక్క జిల్లాల నుంచి అరువు తెచ్చుకొని పోటీ చేయిస్తున్నారని, స్థానిక నేతలు దొరకలేదా అని విమర్శించారు. కేసీఆర్ కోసం త్యాగం చేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి వంటి నేతలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని, పక్క జిల్లా వాళ్లకు టికెట్లను ఎలా అమ్ముకున్నావో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. 20 ఏళ్ల బీఆర్ఎస్ ఉద్యమ పార్టీకి మెదక్‌లో పోటీ చేయడానికి అభ్యర్థి దొరకలేదా అని అన్నారు. జై తెలంగాణ అన్నవాళ్లను కాదని, రియల్ ఎస్టేట్ వాళ్లకి, సూట్‌కేసులు మోసే వాళ్లకి బీఆర్ఎస్ టికెట్లను అమ్ముకుంటుందని విమర్శించారు. ప్రాజెక్టుల పేరు మీద 50 వేల ఎకరాల భూమిని గుంజుకున్న వారికి టికెట్ ఎలా ఇస్తారని ఆయన మండిపడ్డారు. చేతనైతే నిజమైన ఉద్యమకారులకు బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదని సెటైర్ వేశారు. సిద్దిపేట అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసినా మీ పాపం పోదని అన్నారు. దేశంలో ప్రణాళిక, లక్ష్యం లేని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అభివృద్ధి కష్టమని, ముచ్చటగా మూడోసారి బీజేపీ గెలిచి నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయితేనే దేశాభివృద్ధి ముందుకు సాగుతుందని రఘునందన్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కేంద్రంలోని శ్రీ రంగనాయకస్వామి ఆలయంలో పార్టీ మండలాధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన యాగానికి హాజరై.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గ్యారంటీలు, గాలికి హామీలు, సాధ్యం కాని మేనిఫెస్టోలతో ప్రజలను మోసం చేయాలనే ఆలోచన ఉన్న రాజకీయ పార్టీలు ఉన్నంతకాలం అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బీఆర్ఎస్‌లో ఉద్యమ సమయంలో పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపులేదని, మెదక్ జిల్లాలో ఇతర జిల్లా నాయకుల పెత్తనం ఎందుకని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటువేసి మూడోసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ సింగం సత్తయ్య, రమేశ్, రాజాసింగ్, తిరుపతిరెడ్డి, శంకర్‌రెడ్డి, ఆయా గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో చెల్లని రఘునందన్.. మెదక్‌లో ఎట్లా చెల్లుతాడు

● గురిగింజ కింద నలుపు దానికి కనిపించదు
● రఘునందన్‌రావుపై ఎమ్మెల్యే 'చింతా' ఫైర్



వెంకట్రామారెడ్డితో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్, మార్చి 23: దుబ్బాకలో చెల్లని రఘునందన్‌రావు, మెదక్ ఎంపీగా ఎట్లా చెల్లుతాడని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విమర్శించారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డితో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. వెంకట్రామారెడ్డిపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గురిగింజ కింద ఉన్న నలుపు దానికి కనిపించదని, బీజేపీ వారి మాటలు కూడా అలాగే ఉన్నాయన్నారు. వెంకట్రామారెడ్డి కరీంనగర్ వాసి అని అనడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. వెంకట్రామారెడ్డి పక్కా లోకల్ అని, గతంలో ఉమ్మడి జిల్లాలో డ్వామా పీడీగా, జాయింట్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉన్నదని, రఘునందన్‌రావుకు ఏమున్నదని ప్రశ్నించారు. బీజేపీ నేత లక్ష్మణ్ సతీమణి రాజస్థాన్ నుంచి పోటీచేయలేదా? మోదీ గుజరాత్‌ను వీడి వారణాసి నుంచి పోటీచేసిన విషయాన్ని మర్చిపోయావా? అంటూ నిలదీశారు. అలాగే ఈటల రాజేందర్ కరీంనగర్‌ను వీడి మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయడం లేదా అని అన్నారు. బీజేపీలోని 15 ఎంపీ సీట్లలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తప్ప మిగతా వారంతా బయటి నుంచి వచ్చినవారే కాదా? ప్రశ్నించారు. వెంకట్రామారెడ్డికి 2002 నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాతో సంబంధం ఉన్నదని, కలెక్షన్ కోసం ఎలక్షన్‌లోకి రాలేదన్నారు. గత రెండేళ్ల నుంచి జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. జిల్లాలో చేసిన ఉద్యోగంతో ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నదని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషిచేస్తారన్నారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. వందశాతం మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, నరహరిరెడ్డి, చక్రపాణి, జి.వి.శ్రీనివాస్, చేర్యాల ప్రభాకర్, శ్రావణ్‌రెడ్డి, శ్రీకాంత్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు ముంపు బాధితుల సమస్యను పరిష్కరించాలి



ఇరిగేషన్ డీఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

పటాన్‌చెరు, మార్చి 23: అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ముంపు బాధితుల జేఏసీ నాయకులు, సభ్యులు పటాన్‌చెరు ఇరిగేషన్ డీఈ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ముంపు బాధిత సంఘం జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ మాట్లాడుతూ పెద్ద చెరువు ఎగువ భాగంలోని కొత్త చెరువు ఎఫ్‌టీఎల్‌ను సైతం నోటిఫై చేస్తూ విస్తీర్ణం పెంచడం వల్ల సుమారు 20 లేఅవుట్లలోని 5 వేల ప్లాట్లు నీట మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హెచ్ఎండీఏ, పంచాయతీ అనుమతులు ఉన్న లేఅవుట్లలో సైతం ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారించడం వల్ల అనేక కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. అనేకఏళ్లుగా పెద్ద చెరువు నీటిని దిగువకు వదలకపోవడం వల్ల నీటి మట్టం పెరిగి కాలనీలు నీట మునుగుతున్నాయని తెలిపారు. రెండు చెరువులకు కలిపి ఒకే ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ శాఖ బాధ్యతాయుతంగా బాధితుల ఇళ్లస్థలాలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ఇరిగేషన్ డీఈ రామస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ ఆందోళనలో చెరువు ముంపు బాధితుల సంఘం జేఏసీ సభ్యులు సంపత్, టీపీ.రావ్, విజయ్‌కుమార్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, మున్సిపల్ కౌన్సిలర్ కాట సుధారాణిని కలిసి సమస్యను వివరించారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

అలరించిన సంగీత విభావరి

● సంగీతంలో ఓలలాడించిన అరుణ సాయిరాం
● సత్యధామంలో మిన్నంటిన హర్షధ్వానాలు
● అరుణ సంగీతం ఓ ఆధ్యాత్మిక అన్వేషణ, తాత్విక ప్రయాణం
● సత్యధామ్ వ్యవస్థాపకుడు ఎం.వి.దుర్గాప్రసాద్



సంగీత్ ఉత్సవ్‌లో గేయాలను ఆలపిస్తున్న పద్మశ్రీ అరుణ సాయిరాం

సదాశివపేట, మార్చి 23: భారత సంప్రదాయ సంగీత గాయని, కర్ణాటక శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, కేంద్ర సంగీత నాటక అకాడమీ ఉపాధ్యక్షురాలు అరుణ సాయిరాం సంగీత విభావరి అలరించింది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం బిల్‌కల్ గ్రామ శివారులో గల (సత్యధామ్) సత్యనారాయణస్వామి ఆలయ ఆవరణలో శనివారం సత్యధామ్ వ్యవస్థాపకుడు ఎం.వి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంగీత్ ఉత్సవ్'లో ప్రఖ్యాత సంగీత కళాకారిణి అరుణ సాయిరాం తమదైన గాత్రంలో పలువురు వాగ్గేయకారుల కృతులను ఎంతో శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. గణేశ కృతి, రంగపుర విహారా, గోవిందా గోవిందా, త్యాగరాజ కృతులు, ముత్తుస్వామి దీక్షిత్తర్, రామ నీ నామమే రుచిరా, శ్రీ సత్యనారాయణ, బంతురితువ్వ వినయ రామ వంటి గేయాలను సంగీత కృతులతో అరుణ సాయిరాం శ్రావ్యంగా గానం చేసి అహూతులను అలరించారు. ఈ సంగీత కచేరిలో సత్యధామ్ వ్యవస్థాపకుడు ఎం.వి.దుర్గాప్రసాద్ మాట్లాడారు. పద్మశ్రీ అరుణ సాయిరాం దక్షిణ భారతీయ సంగీతంలో అత్యంత ప్రసిద్ధ స్వరాలలో ఒకరిగా ప్రశంసించారు. ఆమె సంగీతం విద్వాంసులను, వాగ్గేయకారులను, సామాన్యులను ఆకర్షించిందన్నారు. బ్రిక్స్ వార్షిక గుర్తింపు అవార్డు 2023-24 ఇండియా టూడే 2023-24 భారతదేశపు టాప్ 100 మహిళా అచీవర్‌లలో అరుణ సాయిరాం ఒకరిగా నిలిచారన్నారు. 2023లో ఫ్రాన్స్ ప్రభుత్వం అరుణకు ప్రతిష్ఠాత్మకమైన 'చెవాలియర్ అవార్డు'ను ప్రదానం చేసిందని పేర్కొన్నారు.



సంగీత్ ఉత్సవ్‌లో పాల్గొన్న ప్రేక్షకులు, భక్తులు

ఆర్టీసీ బస్సు కింద పడి యువకుడి మృతి



మృతిచెందిన గణేష్

జీడిమెట్ల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు చక్రాల కిందపడి ఓ యువకుడు మృతిచెందాడు. మరో వ్యక్తి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం మంగళూరు గ్రామానికి చెందిన మల్లయ్య కుమారులు కె.గణేష్(24), అతని సోదరుడు ఎలక్ట్రీషియన్ పనులు చేస్తుంటారు. శనివారం ఉదయం బైక్‌పై నర్సాపూర్ నుంచి ఓ మోటార్ రిపేర్ కోసం బాలానగర్‌కు వస్తున్నారు. జీడిమెట్ల హమాలీ అడ్డా వద్దకు రాగానే వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను జీడిమెట్ల డిపోకు చెందిన బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తి దూరంలో పడగా, వెనుక కూర్చున్న గణేష్ బస్సు కిందకు వెళ్లాడు. దీంతో అతని తలపై టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్నిర పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని కార్మికుడి మృతి

శివ్వంపేట, మార్చి 23: విధులు ముగించుకుని నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్న కార్మికుడిని బైక్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన శివ్వంపేట మండలం దొంతి సమీపంలో చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అమిత్‌కుమార్‌సింగ్(32) దొంతి సమీపంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడు. శనివారం రాత్రి 10 గంటలకు విధులు ముగించుకుని ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో తూప్రాన్ వైపు నుంచి వస్తున్న బైక్ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తండ్రి ఫేక్‌సింగ్ కూడా ఇక్కడే పరిశ్రమలో పనిచేస్తున్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.

బెల్లం తరలిస్తున్న లారీ పట్టివేత, ఇరువురి అరెస్ట్



ఖేడ్‌లో పట్టుబడిన బెల్లం రవాణా లారీ, నిందితుడితో ఎక్సైజ్ అధికారులు

నారాయణఖేడ్, మార్చి 23: నాటు సారా తయారీ కోసం అక్రమంగా బెల్లం తరలిస్తున్న లారీని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ రఘునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఖేడ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్ తండాలో శుక్రవారం దాడిచేసి 10 లీటర్ల నాటుసారా, 10 లీటర్ల బెల్లం పాకం, 20 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడు చౌహాన్ చందర్‌ను అరెస్ట్ చేశామన్నారు. అతడిని విచారించగా.. బెల్లం ఎక్కడి నుంచి సరఫరా అవుతుందో తెలిపాడని పేర్కొన్నారు. శనివారం అతడు ఇచ్చిన సమాచారం మేరకు ఖేడ్ మండలం జుజాల్‌పూర్ శివారులో హెచ్‌ఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలో నిలిపి ఉంచిన బెల్లం లారీని పట్టుకున్నామని తెలిపారు. లారీలో రూ.10 లక్షల విలువ గల 12,350 కిలోల బెల్లం ఉన్నదని, కర్ణాటకలోని బీదర్ ప్రాంతం నుంచి కరీంనగర్‌కు చెందిన గంధం శెట్టి రమేష్‌కు అప్పగించడానికి బెల్లం లోడు తీసుకెళ్తున్నట్లు కర్ణాటకలోని బీదర్ జిల్లా బాల్కీ తాలుకా బలూరుకు చెందిన లారీడ్రైవర్ బీరప్ప తెలిపాడన్నారు. గంధం శెట్టి రమేష్ సూచన మేరకు మధ్యలో అక్కడక్కడా నాటుసారా తయారీదారులకు బెల్లం అందిస్తూ మిగిలిన బెలాన్ని కరీంనగర్‌కు చేరవేస్తున్నట్లు తెలిపాడు. రమేష్‌పై ఇప్పటికే పలుచోట్ల కేసులు నమోదయ్యాయని ఎక్సైజ్ అధికారులు చెప్పారు. లారీని సీజ్‌చేసి చౌహాన్ చందర్, బీరప్పలను అరెస్టు చేశామని వివరించారు.

నగలు అపహరించే.. పాత నేరస్థురాలి గుట్టురట్టు

● పదిరోజుల్లోనే నిందితురాలి అరెస్ట్



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి

రామాయంపేట, మార్చి 23: రాజధాని నగరంలో మహిళలను మభ్యపెట్టి నగలు ఎత్తుకెళ్లే ఓ పాత నేరస్థురాలి గుట్టును మెదక్ జిల్లా రామాయంపేట పోలీసులు రట్టు చేశారు. రెండేళ్లుగా బేగంపేట, సికింద్రాబాద్ మహంకాళి వీధి తదితర ప్రాంతాల్లో సదరు నిందితురాలు చోరీలకు పాల్పడేది. ఈ క్రమంలో ఈనెల 13న రామాయంపేట బస్టాండ్‌లో ఓ ప్రయాణికురాలి బ్యాగు నుంచి పది తులాల బంగారు నగలు దొంగిలించగా పదిరోజుల వ్యవధిలోనే పోలీసులు కేసును ఛేదించారు. తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి శనివారం రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ పట్టణానికి చెందిన గంగోలి గౌతమితో పాటు తన తోటి కోడలు మాధురి కలిసి హైదరాబాద్‌లోని తన బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో నిజామాబాద్‌కు బస్సులు దొరక్క కొంపల్లిలో బస్సు ఎక్కి రామాయంపేటలో దిగింది. అప్పటికే ఆమెను వెంబడించిన హైదరాబాద్ బొల్లారం ప్రాంతానికి చెందిన శారద అనే నిందితురాలు బ్యాగులో ఉంచిన నగలను దొంగిలించే ప్రయత్నం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో స్థానిక బస్టాండ్‌లో నిజామాబాద్ బస్సెక్కిన గౌతమి బ్యాగులోంచి 10 తులాల నగలను అపహరించింది. తర్వాత బ్యాగ్‌ను పరిశీలించిన గౌతమి నగలు పోయాయని గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అదేరోజు ఫిర్యాదు చేసింది. దీనిని ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు శనివారం బైపాస్‌లో వాహనాల తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా తిరుగుతున్న శారదను అదుపులోకి తీసుకుని విచారించారు. అసలు విషయం బయటపెట్టటంతో శనివారం ఆమెను రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ వెంట సీఐ వెంకట్, ఎస్ఐ రంజిత్ ఉన్నారు.

ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎలక్షన్‌రెడ్డిలను సస్పెండ్ చేయాలి

● పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు
● నర్సారెడ్డి 100 రోజుల్లో వసూలు చేసిన చిట్టా విప్పుతా
● తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 23: ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరి యాదవరెడ్డి, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డిలను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని కోరారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీలో ఉంటూనే పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నర్సాపూర్ అభ్యర్థికి మద్దతుగా ఎలక్షన్‌రెడ్డి పనిచేశారన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి పార్టీ ఎంపీ అభ్యర్థికి మూడోస్థానమా.. లేక రెండోస్థానమా అంటూ అవహేళన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎలక్షన్‌రెడ్డి డీసీసీబీ చైర్మన్‌గా 1100 ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాడని, ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.5 వేల లంచం తీసుకున్నారని, ట్రాక్టర్‌కు రూ.10 వేల లంచం తీసుకున్నాడని ఆరోపించారు. 2009లో టీడీపీలో ఉండి పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేశారని మండిపడ్డారు. తాను ఎక్కడ పనిచేసినా నిఖార్సుగా పనిచేశానని, బిజినెస్ అభివృద్ధి, స్వార్థం కోసం పనిచేయలేదని, తనకు బిజినెస్‌లు లేవన్నారు. మూడుసార్లు పోటీచేసి ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నానని తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఎలక్షన్‌రెడ్డి, యాదవరెడ్డిలను వెంటను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. తాను బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి గెలుపు కోసం పనిచేస్తానని ప్రకటించారు.

నాలుగున్నరేళ్లుగా ఎటుపోయావ్ నర్సారెడ్డి

2019లో కాంగ్రెస్‌లో చేరిన నర్సారెడ్డి నాలుగున్నరేళ్లు ఎటుపోయావో చెప్పాలని, పార్టీ కార్యకర్తలను పట్టించుకోలేదని, ప్రజాసమస్యలపై పోరాడలేదని ప్రతాప్‌రెడ్డి అన్నారు. తాను కబ్జాలు చేశానని నిరూపించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని నల్లాలబాయి, సింగాయపల్లిలో కాఫీ ఫ్యాక్టరీ భూములు, బట్టల మిల్లు కబ్జా చేశారని, రాజీవ్ రహదారిపై గల చెట్లను అమ్ముకున్నారని ఆరోపించారు. 2014లో కాంగ్రెస్‌ను నమ్ముకుని ఎన్నికలకు నాలుగు రోజుల ముందు నుంచి ఎవరికి అందుబాటులో లేకుండాపోయారని, అనంతరం పార్టీలో చేరి పదవులు అనుభవించి కేసీఆర్‌కు మోసం చేశారన్నారు. 2018లో ఎంతకు అమ్ముడుపోయావో చెప్పాలని, 2023లో డిపాజిట్ కూడా రాలేదన్నారు. 2014 నుంచి 2018 వరకు పార్టీలో ఉండి పార్టీని కాపాడిన వాళ్లకి ప్రస్తుతం నామినేటెడ్ పదవులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. నామినేటెడ్ పదవులను అమ్మకానికి పెట్టాడని ఆరోపించారు. పదేళ్లుగా నర్సారెడ్డితో ఉన్న నాయిని యాదగిరికి, వర్గల్ నరేందర్‌రెడ్డికి, ములుగు మాజీ ఎంపీపీ వెంకట్రాంరెడ్డికి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రతాప్‌రెడ్డి పేరు వింటేనే నర్సారెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని, వందరోజులలో నర్సారెడ్డి నియోజకవర్గంలో వసూలు చేసి చిట్టాను పార్లమెంట్ ఎన్నికలకు ముందే బహిర్గతం చేస్తానని ప్రకటించారు. తాను కాంగ్రెస్‌లోకి వెళ్తే ఆయన ఇంటి వద్ద పది మంది కూడా ఉండరన్నారు. తాను అనుకుంటే నర్సారెడ్డి రోడ్డుపై కూడా తిరగలేడని హెచ్చరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నవాజ్ మీరా, రామకృష్ణారెడ్డి, చింత శ్రీనివాస్, శేఖర్, ఉమేశ్, రమేశ్, దుర్గాప్రసాద్, కన్నాయాదవ్, నరేశ్, వెంకటేశ్, మొసీన్ తదితరులున్నారు.

'పేట' తైబజార్ వేలంతో రూ.8 లక్షల ఆదాయం

పెద్దశంకరంపేట, మార్చి 23: పెద్దశంకరంపేట మేజర్ గ్రామపంచాయతీకి తైబజార్ వేలం ద్వారా రూ.8 లక్షల 1000 ఆదాయం సమకూరినట్లు గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ గ్రేస్‌బాయి శనివారం తెలిపారు. పెద్దశంకరంపేటలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికిగాను తైబజార్‌కు వేలం పాట నిర్వహించారు. పెద్దశంకరంపేటకు చెందిన మేకలకాడి కిష్టయ్య రూ.8 లక్షల 1000కి వేలం పాట పాడి దక్కించుకున్నారు. మిగిలిన పశువుల సంత, కాంటా రుసుములకు ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో వాయిదా వేశామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పేట ఈవో వెంకటరాములు, కంప్యూటర్ ఆపరేటర్ ఆనంద్‌కుమార్, సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో తైబజార్ వేలం, గతం కంటే రూ.3 లక్షలు తక్కువ

నిజాంపేట, మార్చి 23: మండల కేంద్రమైన నిజాంపేట గ్రామపంచాయతీలో 2024-25 సంవత్సరానికిగాను తైబజారు వేలం పాటను పంచాయతీ కార్యదర్శి నర్సింహులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గ్రామానికి చెందిన అనరాషి పోచయ్య రూ.1.66 లక్షలకు వేలం పాట పాడారు. గతేడాది రూ.3 లక్షలు కాగా.. ఈ సారి 1.66 లక్షల పాట పాడారని సీనియర్ అసిస్టెంట్ రమేష్ అన్నారు. ఈ నివేదికను పై అధికారులకు పంపి, వారి సూచన మేరకు తుది తీర్పు నిర్ణయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండల్‌రెడ్డి, వేలం పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని వదిలి రైతులను ఆదుకోవాలి

● ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



రాయపోల్ మండలం కొత్తపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, మార్చి 23: మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల నుంచి కాలువల్లోకి నీటిని వదిలి రైతులను ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన రాయపోల్ మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, మల్లన్నసాగన్, కొండపోచమ్మ సాగర్‌ల నుంచి నీటిని విడుదల చేసి పంట పొలాలను రక్షించాలని పేర్కొన్నారు. మేడిగడ్డ పేరుతో సాకులు చెప్పి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, మల్లారెడ్డి, గణేష్ పాల్గొన్నారు.



ఆదివారం కొనుగోలుదారులతో రద్దీగా అంగడి



రోడ్డుమీదనే క్రయవిక్రయాలు జరుపుతున్న వ్యాపారులు

ఏళ్లుగా రోడ్డే మార్కెట్

● కూరగాయల మార్కెట్‌కు స్థలం కరువు

● ఇబ్బందులు పడుతున్న విక్రయదారులు, కొనుగోలుదారులు

దౌల్తాబాద్, మార్చి 23: మండల కేంద్రంలో కూరగాల మార్కెట్ లేక అటు వ్యాపారులు ఇటు కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్‌కు స్థలం లేక నాలుగైదు దశాబ్దాలుగా రోడ్డుపైననే కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆదివారం అంగాడిగా జిల్లాలోనే ప్రథమం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా నుంచి లాల్ బహదూర్‌శాస్త్రి వరకు కూరగాయలు, వివిధ రకాల వస్తువుల క్రయవిక్రయాలు జోరుగా సాగుతాయి. ఆదివారం అంగాడే కాకుండా రైతులు, వ్యాపారులు నిత్యం కూరగాయలు అమ్ముతుంటారు.

ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ

ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కూరగాయలు, పండ్లు, మాంసాహారాలు విక్రయిస్తారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ప్రభుత్వాలను మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా ఫలితం లేకుండా పోయింది. అందరికీ అనువైన చోట మార్కెట్ ఏర్పాటు చేయాలని, మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేసేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

మార్కెట్ ఏర్పాటు చేయాలి



ఎన్నో ఏళ్లగా మండల కేంద్రంలో నిత్యం కూరగాయలు అమ్ముతూ బతుకుతున్నాం. ఎండకు ఎండుతూ వానకుతడుస్తూ పోట్టపోసుకుంటున్నాం. మార్కెట్‌కు స్థలం కేటాయించి నిర్మాణం చేయాలి.

- బసాని రాజు, అమ్మకదారుడు దౌల్తాబాద్

మార్కెట్ లేక ఇబ్బందులు పడుతున్నాం



దౌల్తాబాద్‌లో కూరగాయాల మార్కెట్ లేక రోడ్డుపైననే ఎక్కడ పడితే అక్కడ కూరగాయాలు, ఇతర వస్తువులు అమ్ముకునే దుస్థితి ఉంది. మార్కెట్ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం.

- బసాని లక్ష్మి, అమ్మకదారురాలు దౌల్తాబాద్

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కొండపాక, మార్చి 23: పురుగుల మందు తాగిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని సిరిసినగండ్ల గ్రామంలో శనివారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన నారాయణరావుపేట ఐలయ్య(70) రోజు కల్లు తాగుతుండేవాడు. కల్లు తాగవద్దని భార్య మందలించడంతో ఈ నెల 21న ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుమారుడు నర్సింలు వెంటనే సిద్దిపేటకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

సిద్దిపేట అర్బన్ ,మార్చి 23 : సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని బట్టి రామన్నపల్లి బస్టాండ్ చౌరస్తాలో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే, నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మధు, 3 టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ విజయభాస్కర్‌లు తెలిపారు. శనివారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ.. కొండపాక మండలం సిరిసినగండ్ల నుంచి గంజాయి తీసుకుని ముగ్గురు యువకులు వస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు, బట్టి రామన్నపల్లి బస్టాండ్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్స్, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ ముగ్గురిపై గతంలో మోటార్ సైకిళ్ల దొంగతనాలు, గంజాయి విక్రయ కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ పెట్టే అవకాశం ఉందని ఏసీపి వివరించారు. నిందితులు సుక్కసారి భాను ప్రసాద్ (21) మహబూబ్ నగర్ జిల్లా ప్రస్తుత నివాసం సిరిసినగండ్ల, బోయిని నరేష్ (22) గజ్వేల్ మండలం అహ్మదీపూర్, అర్కల శేఖర్ (21) గజ్వేల్ మండలం అహ్మదీపూర్‌కు చెందిన వారిగా తెలిపారు. సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి గంజాయి ముఠాను పట్టుకున్న ఎస్ఐ విజయ్ భాస్కర్‌ను ఐడి పార్టీ అఫ్జల్, శ్రీనివాసులను ఏసీపీ అభినందించారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

● సీఐ మహేందర్‌రెడ్డి

ములుగు, మార్చి 23: గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓ వెంచర్లో గంజాయి తాగుతున్నారన్న సమాచారంతో దాడి చేసి వర్గల్‌కు చెందిన తలారి భరత్‌కుమార్(21), భార్గవి నిఖిలేశ్వర్‌రెడ్డి(21) అనే ఇద్దరు యువకులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి 46 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ విజయ్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళులు

దుబ్బాక, మార్చి 23: భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల వర్ధంతిని శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి భాస్కర్, నాయకులు సాధిక్, భాస్కర్, రాజు, లక్ష్మీనర్సయ్య, రవి, స్వామి తదితరులున్నారు.



దుబ్బాకలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జెజ్జంకిలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులార్పిస్తున్న నాయకులు

● **జగదేవ్‌పూర్:** భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ సర్పంచ్‌లు భాను ప్రకాశ్‌రావు, సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మంజుల మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీ నాయకులు దయానందరెడ్డి, నర్సింహారెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, ఐలయ్య, వెంకట్, రాజు, శ్రీరాంరెడ్డి, లింగం, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, కుద్దూస్, నవీన్, వెంకట్ రెడ్డి, భాను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బెజ్జంకి: భగత్‌సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులార్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి రూపేష్, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మహేశ్, శేషు, రవి, శ్రావణ్, నర్సయ్య, సత్తయ్య, బాబు పాల్గొన్నారు.

● **హుస్నాబాద్ టౌన్:** భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం హుస్నాబాద్ పట్టణంలోని సీపీఐ భవనంలో ఎఐవైఎఫ్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగామ రాజ్‌కుమార్, అయిలేని సంజీవరెడ్డి, మంజుల, తొందూరి రేవతి, ప్రశాంత్, అజయ్, రమేశ్, ఆనందం, బాలరాజు, మహేందర్ తదితరులున్నారు. పట్టణంలోని నవభారత్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు.

సన్నాయినొక్కులు మానుకోవాలి

దుబ్బాక, మార్చి 23: ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, దుబ్బాక పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ కాల్వ నరేష్‌లు మండిపడ్డారు. శుక్రవారం దుబ్బాకలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇతరపార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరితే చప్పుడు చేయలేదని, ఇప్పుడు మాత్రం సన్నాయినొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన కొనసాగుతుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పార్టీపై విమర్శలు మానుకోవాలని హితువు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాజిరెడ్డి, కళాధర్‌రెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, రామచంద్రారెడ్డి, స్వామి, నర్సింలు తదితరులున్నారు.

'అక్రమ మట్టితవ్వకాలపై చర్యలు తీసుకోవాలి'

చేర్యాల, మార్చి 23: మండలంలోని వీరన్నపేట గ్రామంలో అక్రమంగా కొనసాగిస్తున్న మట్టి తవ్వకంపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామశివారులోని గుట్టకింద కొద్దిరోజులుగా తవ్వకం చేస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నారన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన యువకులు వారిని అడ్డుకుని ఎక్స్‌కవేటర్, టిప్పర్లను పోలీసులకు అప్పగించినా రాజకీయ అండదండలతో తిరిగి తవ్వకం చేస్తున్నారని, అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మట్టితవ్వకం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యూత్ సభ్యులు కోరుతున్నారు.

పార్టీ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలి



నియామక పత్రాలు అందిస్తున్న మన్నె శ్రీనివాస్

ములుగు, మార్చి 23: మండలంలో బీజేపీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మన్నె శ్రీనివాస్ కోరారు. శనివారం వంటిమామిడిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రఘునందన్‌రావును గెలిపించుకోవడం కోసం మండలంలోని కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ములుగు మండల బీజేపీ కార్యవర్గ ఉపాధ్యక్షుడిగా కొండు నరసింహులు, కార్యదర్శిగా నరేశ్‌గౌడ్, యువమోర్చా అధ్యక్షుడిగా కృష్ణ యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా బబ్బూరి స్వామిగౌడ్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా పల్లె నవీన్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కృష్ణ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా అశోక్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎండీ షాహిద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి నియామకపత్రాలు అందజేశారు.

జగదేవ్‌పూర్ బీజేపీ మండల కమిటీ ఎన్నిక

జగదేవ్‌పూర్, మార్చి 23: బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జగదేవ్‌పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఐలయ్య తెలిపారు. శనివారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు బీజేపీ మండల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండల ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, నర్సింలు, కొమ్ము రాజు, హరికృష్ణ, తిగుల్ల యాదగిరి, సుధాకర్, ప్రధాన కార్యదర్శులుగా అజిత్‌కుమార్‌రెడ్డి, కందుల బాలరాజు, కార్యదర్శులుగా సత్యనారాయణ, కొట్టాల మల్లేశం, కస్తూరి దేవేందర్‌రెడ్డి, కందుకూరి కరుణాకర్, వెంకటేశ్, కోశాధికారిగా కిషన్, యువమోర్చా అధ్యక్షుడిగా నర్రా రాజ్‌కుమార్, మహిళా మోర్చా నర్సమ్మ, కిసాన్ మోర్చా పర్వతాలు, ఎస్సీ మోర్చా గడ్డం బాలాజీ, గిరిజన మోర్చ కర్నే ప్రభాకర్, మైనార్టీ మోర్చా ఎండీ ఉమర్, బీసీ మోర్చా బీమరి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీకాంత్, నర్ర రాజు, కార్యవర్గ సభ్యులుగా గర్నెపల్లి తిరుపతి, ఉపేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్, మనోహర్, వేణుగోపాల్‌రెడ్డిలను ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటించారు.

'ముదిరాజ్‌లను వెలివేసిన వారిని శిక్షించాలి'

హుస్నాబాద్, మార్చి 23: భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కుటుంబాలను వెలివేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో మనుషులను మనుషులు వెలివేయడం ఏమిటని ప్రశ్నించారు. ముదిరాజ్‌లను చెరువులో చేపలు పట్టవద్దని, సొసైటీలు ఏర్పాటు చేసుకోవద్దని ఆంక్షలు విధించి గ్రామ బహిష్కరణ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ నాయకులు బాషవేని రాజయ్య, బొల్లి శ్రీనివాస్, పిట్టల నారాయణ, గీకురు వెంకటేశం, గోనెల మధుకర్, గందె చిరంజీవి తదితరులున్నారు.

ఆస్తి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

● గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్య

గజ్వేల్, మార్చి 23: ఆస్తి పన్నులను చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్య పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సంగాపూర్ రోడ్డులోని కిమ్స్ ఆసుపత్రికి సంబంధించిన రూ.1,92,268 రూపాయల టాక్స్‌ను వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు రోజులలో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రజలు ఆస్తి పన్నులను చెల్లించాలని కోరారు.



నిరుపయోగంగా ఉన్న నీటి తొట్టె

వేసవిలో పశువుల దాహార్తిని తీర్చడానికి వివిధ గ్రామాల్లో నీటితోట్లను నిర్మించారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని కొండాపూర్, ఆరెపల్లి, మిరుదొడ్డి, అందె, మోతె తదితర గ్రామాల్లో నిర్మించిన నీటి తోట్లు ఇప్పుడు నిరుపయోగంగా మారాయి. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడంతో, గ్రామాల్లో నీటి కొరత ఏర్పడుతున్నది. నిరుపయోగంగా మారిన నీటితోట్లను వినియోగంలోకి తేవాలని పశుపోషకులు కోరుతున్నారు.

- మిరుదొడ్డి

అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల నష్ట నివేదికను అందించాలి

బెజ్జంకి, మార్చి 23: అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల నష్ట నివేదికను మూడు రోజుల్లోగా అందించాలని హుస్నాబాద్ ఏడీఏ మహేశ్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపూర్, వడ్లూరు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి మాట్లాడారు. వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన వివరాలను ఏఈవోలు క్షేత్రస్థాయిలో నివేదికను రూపొందిస్తున్నారని తెలిపారు.

టీబీ మోడల్ పర్సన్ అవార్డు

జగదేవ్‌పూర్, మార్చి 23: జగదేవ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ జితేందర్ రెడ్డికి జిల్లా ఉత్తమ టీబీ మోడల్ పర్సన్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్ చేతులమీదుగా ఈ అవార్డును స్వీకరించారు.

ఓటుహక్కు కలిగి ఉండాలి

మిరుదొడ్డి,మార్చి23: పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సామాజిక కార్యకర్త లక్ష్మన్, నైపుణ్య ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐలయ్యలు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డిలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు శ్రీనివాస్, రవి, చంద్రకుమార్, నరేష్, స్వామి తదితరులున్నారు.

అంగన్‌వాడీ సందర్శన

సిద్దిపేట అర్బన్, మార్చి 23 : అర్బన్ మండలం మిట్టపల్లిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం రిలయన్స్ ఫౌండేషన్ అధికారులు సందర్శించి అంగన్‌వాడీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు

● తహసీల్దార్ లక్ష్మారెడ్డి

నారాయణరావుపేట, మార్చి 23: ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని అనుమతి లేకుండా చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను శుక్రవారం రాత్రి రెవెన్యూ అధికారులు, పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 1645లో శుక్రవారం రాత్రి గుట్టను చదును చేస్తున్నరని వచ్చిన సమాచారంతో రెవెన్యూ అధికారులు, సిద్దిపేట రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని ఎక్స్‌కవేటర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిని చదును చేసినందుకు రూ.50 వేల జరిమాన విధించామన్నారు.

క్షయ నిర్మూలన మన అందరి బాధ్యత

సిద్దిపేట టౌన్, మార్చి 23: క్షయ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యతని సిద్దిపేట జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని డీఎంఅండ్‌హెచవో కార్యాలయంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. క్షయ వ్యాధిని త్వరతగతిన గుర్తించాలని, వ్యాధి తీవ్రత పెరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు కాశీనాథ్, ప్రోగ్రాం అధికారి శ్రీదేవి, వినోద్ బాబ్జి, రజిని, విజయరాణి, ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీలత, రవీందర్‌రెడ్డి, డెమో నవీన్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు హోలీ సంబురాలు



ఆరెపల్లిలో హోలీ జరుపుకుంటున్న విద్యార్థులు

మిరుదొడ్డి,/చేర్యాల మార్చి 23: మండలంలోని ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు. చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో శనివారం ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రంగులు చల్లుకుని ఆనందోత్సాహాలు వ్యక్తపరిచారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత

హుస్నాబాద్ టౌన్, మార్చి 23: హుస్నాబాద్ పట్టణ శివారు, కూచనపల్లి గ్రామంలో కొంతమంది అక్రమంగా చెట్లను నరికివేస్తూ, వేల రూపాయలు దండుకుంటున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిన్నకోడూరు, మార్చి 23: పౌష్టికాహారంతో గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో రమాదేవి అన్నారు. పోషణ పక్షంలో భాగంగా శనివారం మండలంలోని చంద్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రం2లో గర్భిణీలు, బాలింతలు, బాలికలకు చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఏస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

● **చేర్యాల:** కొమురవెల్లి మండలకేంద్రంలోని రైతువేదికలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండలంలోని ఆకునూరు గ్రామంలోనూ పోషణ పక్వాడ నిర్వహించారు. కార్యక్రమంలో చేర్యాల సీడీపీవో శారద సూపర్‌వైజర్ పావణి తదితరులు పాల్గొన్నారు.

● **మద్దూరు:** శనివారం మద్దూరు క్లస్టర్ పరిధిలోని లద్నూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత వైద్యాధికారులు సుధీర్, స్టువర్ట్‌సన్, ఏఎన్ఎం యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఎలిజబెత్, మంజుల, విజయ, ఆయాలు, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



చిన్నకోడూరు: గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో రమాదేవి

● **దౌల్తాబాద్:** శనివారం మండల పరిధిలోని సూరంపల్లిలో అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్‌పక్వాడా కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బాలమణి, నాగరాణి

విద్యాధరి క్షేత్రంలో శని త్రయోదశి మహోత్సవం

వర్గల్, మార్చి 23: వర్గల్ విద్యాధరి క్షేత్రంలో శని త్రయోదశి మహోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ వేద పండితుల వేద మంత్రోశ్చరణ మధ్య ఆలయ వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. పూజల అనంతరం మకర, కుంభ, మీనా, వృశ్చిక, కర్కాటక తదితర రాశుల వారికి దోష నివారణ కోసం సామూహిక శని పూజలు నిర్వహించారు. శని పూజలు చేసిన భక్తులు క్షేత్రంలో శనైశ్చరాలయంలో శనైశ్చరుడికి తైలాభిషేకాలు చేశారు. దోష నివారణ కోసం భక్తులు వందల సంఖ్యలో క్షేత్రానికి వచ్చారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. వేడుకల సందర్భంగా విద్యాధరి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ప్రగతి చక్రం అవార్డుల అందజేత

సిద్దిపేట అర్బన్, మార్చి 23: టీఎస్ ఆర్టీసీలో ఎన్నడూ లేని విధంగా నూతన పథకాలను ప్రవేశపెడుతూ, ఉద్యోగుల కృషిని గుర్తించి గౌరవించాలన్న ఉద్దేశంతోనే ప్రగతి చక్రం అవార్డులను అందజేస్తున్నట్లు రీజనల్ మేనేజర్ ప్రభులత తెలిపారు. శనివారం సిద్దిపేట ఆర్టీసీ డిపోలో దుబ్బాక, సిద్దిపేట డిపోలకు చెందిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులందరూ మెరుగైన సేవలు అందించి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా డిపో పరిధిలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి, మెకానికల్ ఇంజనీర్ రంజిత్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, దుబ్బాక సీనియర్ ఇన్‌స్పెక్టర్ కనకలక్ష్మి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో మెరుగ్గా బోధన

హుస్నాబాద్‌రూరల్, మార్చి 23: కార్పొరేట్ విద్య బోధన కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగ్గా విద్యాబోధన జరుగుతున్నదని ఎంఈవో తగరపు దేశిరెడ్డి పేర్కొన్నారు. శనివారం హుస్నాబాద్ మండలం కూచనపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల పిల్లలకు చదువు భారం కాకుండా, ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తోందన్నారు. మన ఊరు మన బడిని మనం కాపాడుకోవాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శనను ఎంఈవో ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, జ్యోతిరెడ్డి, శ్రీలత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అమలు కాని హామీలతో కాంగ్రెస్ మోసం చేస్తున్నది

● బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ

సిద్దిపేటటౌన్, మార్చి 24: అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ ఆరోపించారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ లాల్, పాల సాయిరాం, గుండు భూపేష్, యాదగిరి, ఫక్రుద్దీన్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఆరు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీకి, మెదక్ పార్లమెంటు స్థానం గెలవడం నల్లేరు మీద నడకేనన్నారు. ఈనెల 26 నుంచి మెదక్ పార్లమెంటు స్థానంలోని అన్ని నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 27న పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయం పొన్నాల వద్ద మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన 3వేల మందితో సన్నహక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణశర్మ

చౌకబారు విమర్శలు మానుకోవాలి

వెయ్యి ఓట్లతో గెలిచిన దుబ్బాక బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావులపై చేస్తున్న చౌకబారు విమర్శలు మానుకోవాలని రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు పాల సాయిరాం మండిపడ్డారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల సాయిరాం మాట్లాడుతూ.. లోకసభ స్థానానికి ఎంపీగా పోటీ చేయాలంటే జిల్లాలోని వ్యక్తి అయి ఉండాలనే నిబంధన ఉందన్న జ్ఞానం కూడా రఘునందన్ లేదని ఎద్దేవా చేశారు. రఘునందన్‌కు ఓటమి భయం పట్టుకుందని, సమర్థుడైన అభ్యర్థి ఎదురుగా ఉండడంతో పిచ్చి కూతలు కూస్తున్నాడన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడెక్కడ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారో తెలుసుకుని, మా అభ్యర్థిని విమర్శించాలన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి ఓర్వలేని నీకు సిద్దిపేట నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నగేష్, మెరుగు మహేష్, రెడ్డి యాదగిరి, రజనీకాంత్‌రెడ్డి, శ్యామ్ యాదవ్, మహిపాల్ గౌడ్, బాబ్ జానీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాల సాయిరాం